
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 13 2026
suryachitramagazine@gmail.com









# తెలంగాణ గద్దర్ అవార్డ్ విజేతలు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026


ప్రజాగాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన గద్దర్ ఫిలిం అవార్డ్స్ కు సంబంధించిన **2025** సంవత్సరపు విజేతల జాబితా అధికారికంగా ప్రకటించబడింది. జ్యూరీ సభ్యులు రెడీ చేసిన లిస్ట్ ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందజేయగా, ఈ సమావేశంలో నిర్మాత దిల్ రాజు, నటుడు తనికెళ్ల భరణి, రోజా రమణి, సంగీత దర్శకుడు మణిశర్మ, నటి ప్రగతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జ్యూరీ అవార్డు గ్రహీతల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ సినీ పరిశ్రమకు విశేష సేవలు అందించిన మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ నేషనల్ అవార్డును ప్రకటించగా, విలక్షణ నటి జయసుధకు అక్కినేని నాగేశ్వరరావు అవార్డు దక్కింది. పైడి జయరాజ్ అవార్డు కమల్ హాసన్‌కు, సినారే అవార్డు సుద్దాల అశోక్ తేజకు, నాగిరెడ్డి చక్రపాణి అవార్డు అశ్వినీదత్‌కు, రఘుపతి వెంకయ్య అవార్డు రమేష్ ప్రసాద్ కు, కాంతారావు అవార్డు ఆర్. నారాయణ మూర్తికి ప్రకటించారు. ఈ ఇయర్ మొత్తం **17** విభాగాల్లో గద్దర్ ఫిలిం అవార్డులను అందజేస్తున్నట్లు జ్యూరీ వెల్లడించగా, కొత్తగా సామాజిక సందేశాత్మక చిత్రాలకు ప్రత్యేక పురస్కారాలతో పాటు డాక్టర్ సినారే, ఏఎన్ఆర్ పేర్లతో అవార్డులను కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. **2025** జనవరి **1** నుంచి **2025** డిసెంబర్ **31** మధ్య రిలీజైన సినిమాలను నామినేషన్లకు ఎంపిక చేశారు.

ఉత్తమ నటుడు- నాగ చైతన్య (తండేల్)
ఉత్తమ నటి- రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్)
ఉత్తమ చిత్రం- రాజు వెడ్స్ రాంబాయి
ఉత్తమ ద్వితీయ చిత్రం- దండోరా
ఉత్తమ తృతీయ చిత్రం- ది ప్రీ వెడ్డింగ్ షో
నేషనల్ ఇంటిగ్రిటీ సినిమా- తండేల్
ఉత్తమ పర్యావరణ చిత్రం- ఇగ్వా
ఉత్తమ డెబ్యూ ఫీచర్ ఫిల్మ్- లిటిల్ హార్ట్స్
ఉత్తమ వినోదాత్మక చిత్రం- సంక్రాంతికి వస్తున్నాం
ఉత్తమ సోషల్ మెసేజ్ చిత్రం- కోర్టు
ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ మూవీ- మిరాయ్
ఉత్తమ బాలల చిత్రం- అనగనగనా
ఉత్తమ దర్శకుడు- సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ డెబ్యూ దర్శకుడు - సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్)
ఉత్తమ సహాయ నటుడు- శివాజీ
ఉత్తమ సహాయ నటి- భూమిక
ఉత్తమ సంగీత దర్శకుడు- మార్క్ కె రాబిన్ (దండోరా)
ఉత్తమ నేపథ్య గాయకుడు- అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ నేపథ్య గాయని - సాహితి చాగంటి (కన్నప్ప)
ఉత్తమ హాస్యనటుడు- కృష్ణ తేజ (జిగ్రీస్)
ఉత్తమ బాలనటుడు- రోహన్ రాయ్ (ప్రీ వెడ్డింగ్ షో)
ఉత్తమ కథా రచయిత- గుణశేఖర్ (యుఫోరియా)
ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ - అనిల్ రావిపూడి
ఉత్తమ గేయ రచయిత - నందకిశోర్ (కుబేర)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్- కార్తిక్ ఘట్టమనేని (మిరాయ్)
ఉత్తమ ఎడిటర్ - శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్)
ఉత్తమ ఆడియోగ్రాఫర్ - ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కిందపురి)
ఉత్తమ కొరియోగ్రాఫర్- గిర గిర గిర (ఛాంపియన్)
ఉత్తమ ఆర్ట్ డైరక్టర్- తోట తరణి (ఛాంపియన్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్- చంద్రకాంత్ (ఛాంపియన్)
ఉత్తమ స్పెషల్ జ్యూరీ ఫిల్మ్- 23
ఉత్తమ నటుడు స్పెషల్ జ్యూరీ - చైతూ జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ నటి స్పెషల్ జ్యూరీ- అనంతిక (8 వసంతాలు)
స్పెషల్ జ్యూరీ హీరో- రోషన్ (ఛాంపియన్)

# తెలంగాణ గద్దర్ అవార్డ్స్ విజేతలు



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 13 2026


సినీ ఇండస్ట్రీలో మరో కొత్త వివాదం తెరపైకి వచ్చినట్టు కనిపిస్తోంది. ఇండస్ట్రీలో మహిళల గౌరవం, మీడియా ప్రవర్తన, ప్రొఫెషనల్ హద్దులపై మరోసారి పెద్ద చర్చ లేవనెత్తారు. తాజాగా కన్నడ హీరోయిన్స్ సప్తమి గౌడ , ఆషిక రంగనాథ్, రుక్మిణి వసంత్‌లు లు చేసిన పోస్టు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. సినిమా, పబ్లిక్ ఈవెంట్స్‌కు హాజరయ్యే హీరోయిన్స్, నటీమణులను అభ్యంతరకరంగా ఫోటోలు తీయడం, అలాగే, శరీర భాగాలపై ఉద్దేశపూర్వకంగా జూమ్ చేయడం చూపించడం సరికాదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏమైందంటే? కొన్నేళ్ల క్రితం వరకు పాపారాజీ కల్చర్ బాలీవుడ్‌కే పరిమితమై ఉండేది. కానీ, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలోనూ ఈ ధోరణి పెరుగుతోంది. సినిమా ఆడియో లాంచ్‌లు, ట్రైలర్ రిలీజ్‌లు, అవార్డ్ వేడుకలు, ప్రెస్ మీట్లు వంటి కార్యక్రమాల్లో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు గుంపులుగా చేరి సెలబ్రిటీల ఫోటోలు తీస్తున్నారు. అయితే ఇక్కడే సమస్య మొదలవుతోంది. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా మహిళా నటీమణుల శరీర భాగాలపై అనవసరంగా జూమ్ చేయడం, అసభ్యకర యాంగిల్స్‌లో వీడియోలు తీయడం, ఆ క్లిప్స్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటి చర్యలు చేస్తున్నారు. ఈ విషయంపై కన్నడ హీరోయిన్స్ మండిపడుతున్నారు. మా కళను ప్రజలకు పరిచయం చేయడానికి. కానీ శరీరాన్ని హైలైట్ చేసే విధంగా చిత్రీకరించడం పూర్తిగా అవమానకరమని ఆమె పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం వరకు పాపారాజీ కల్చర్ బాలీవుడ్‌కే పరిమితమై ఉండేది. కానీ, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలోనూ ఈ ధోరణి పెరుగుతోంది. సినిమా ఆడియో లాంచ్‌లు, ట్రైలర్ రిలీజ్‌లు, అవార్డ్ వేడుకలు, ప్రెస్ మీట్లు వంటి కార్యక్రమాల్లో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు గుంపులుగా చేరి సెలబ్రిటీల ఫోటోలు తీస్తున్నారు. అయితే ఇక్కడే సమస్య మొదలవుతోంది. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా మహిళా నటీమణుల శరీర భాగాలపై అనవసరంగా జూమ్ చేయడం, అసభ్యకర యాంగిల్స్‌లో వీడియోలు తీయడం, ఆ క్లిప్స్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటి చర్యలు చేస్తున్నారు. ఈ విషయంపై కన్నడ హీరోయిన్స్ మండిపడుతున్నారు. మా కళను ప్రజలకు పరిచయం చేయడానికి. కానీ శరీరాన్ని హైలైట్ చేసే విధంగా చిత్రీకరించడం పూర్తిగా అవమానకరమని ఆమె పేర్కొన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026




టాలీవుడ్ సెన్సేషన్ మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్లను ఆకర్షిస్తోంది. అచ్చమైన దేశీ లుక్‌లో మెరిసిపోతూ ఆమె పంచుకున్న చిత్రాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్లలో మృణాల్ ఠాకూర్ ఒకరు. టీవీ సీరియల్స్ ద్వారా నటిగా ప్రయాణం ప్రారంభించిన ఈ మరాఠీ బ్యూటీ.. హిందీ సినిమాలతో బిగ్ స్క్రీన్ మీదకు వచ్చింది. సీతారామం చిత్రంతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే ప్రేక్షకులను మాయ చేసింది. ప్రస్తుతం డెకాయిట్‌తో పాటుగా అల్లు అర్జున్ – అట్లీ సినిమాలో నటిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ.. లేటెస్టుగా ఇన్స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోలు పంచుకుంది. దేశీ లుక్‌లో ఉన్న మృణాల్ పిక్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026


# ఈ వారం ఓటీటీల్లోకి సినిమాలు..


ప్రస్తుత తరంలో ప్రేక్షకుల అభిరుచి మారడంతో వినోద ప్రపంచంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి ప్రత్యేకమైన క్రేజ్ ఏర్పడింది. ప్రతి వారం కొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లు విడుదలవుతుండటంతో సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా థియేటర్లలో పెద్ద సినిమాలు లేని వారాల్లో ఓటీటీలు ప్రేక్షకులకు ప్రధాన వినోదంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి రెండో వారంలో కూడా పలు ఓటీటీ వేదికలు ప్రేక్షకులను అలరించేందుకు కొత్త కంటెంట్‌తో సిద్ధమయ్యాయి. ఈ వారం థియేటర్లలో పెద్ద సినిమాలు లేకపోయినా, ఓటీటీలో మాత్రం 20కు పైగా సినిమాలు, వెబ్‌సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. ముఖ్యంగా రవితేజ నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', విశ్వక్ సేన్ నటించిన 'ఫంకీ', ప్రియాంక మోహన్ ప్రధాన పాత్రలో వచ్చిన 'మేడిన్ కొరియా' వంటి చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

ముందుగా నెట్‌ఫ్లిక్స్ ప్లాట్‌ఫామ్‌లో విడుదల కానున్న కంటెంట్‌పై దృష్టి పెడితే... మార్చి 10న ప్రముఖ ఇంగ్లిష్ వెబ్‌సిరీస్ 'వన్ పీస్ సీజన్ 2' స్ట్రీమింగ్ కానుంది. మార్చి 12న తెలుగు డబ్బింగ్‌తో 'మేడిన్ కొరియా' సినిమా విడుదల అవుతుంది. అదే రోజున ఇంగ్లిష్ వెబ్‌సిరీస్ 'వర్జిన్ రివర్ సీజన్ 7' కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే విశ్వక్ సేన్ నటించిన తెలుగు సినిమా 'ఫంకీ' కూడా మార్చి 12 నుంచే నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వస్తోంది. ఇక అమెజాన్ ప్రైమ్ వీడియోలో కూడా ఆసక్తికర కంటెంట్ సిద్ధమైంది. యువతలో మంచి క్రేజ్ ఉన్న హిందీ వెబ్‌సిరీస్ 'ది ఆస్పిరెంట్స్ సీజన్ 3' మార్చి 13 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఐఏఎస్ లక్ష్యంతో ప్రయత్నించే యువత జీవితంలో ఎదురయ్యే సవాళ్లతో రూపొందిన ఈ సిరీస్‌కు ఇప్పటికే మంచి ఆదరణ లభించింది. అదే రోజున తమిళ వెబ్‌సిరీస్ 'లోకల్ టైమ్స్' కూడా ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. జియో హాట్‌స్టార్‌లో మార్చి 9న హిందీ రియాలిటీ వెబ్‌సిరీస్ 'ద సొసైటీ సీజన్ 2' విడుదలైంది. మార్చి 13న తెలుగు డబ్బింగ్ వెబ్‌సిరీస్ 'రిసార్ట్', అలాగే యానిమేషన్ చిత్రం 'జూటోపియా 2' విడుదల కానున్నాయి. మార్చి 15న ఇంగ్లిష్ చిత్రం 'ద ఫ్యామిలీ మెక్‌ములెన్' స్ట్రీమింగ్‌కు రానుంది. ఇక జీ5 ప్లాట్‌ఫామ్‌లో





మార్చి 13న రవితేజ నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా విడుదల కానుంది. అదే రోజున తమిళ చిత్రం 'పూకీ' కూడా స్ట్రీమింగ్ అవుతుంది. అలాగే మార్చి 14న 'అంధ ప్యార్ 2.0' అనే రియాలిటీ షో కూడా ప్రేక్షకులను అలరించనుంది. సన్ నెక్స్ట్‌లో మార్చి 13న తమిళ సినిమా 'నాంగళ్', 'ఫ్రైడే' , లయన్స్ గేట్ ప్లేలో తెలుగు డబ్బింగ్ చిత్రం 'ద తాజ్ స్టోరీ' స్ట్రీమింగ్ కానున్నాయి. ఇక ఎమ్ఎక్స్ ప్లేయర్లో మార్చి 11న హిందీ వెబ్‌సిరీస్ 'సంకల్ప్' విడుదల అవుతోంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ మాత్రం ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించేందుకు సిద్ధమయ్యాయి.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మార్చి 13 2026 | 6




## డాల్బీ సినిమాస్ ఫార్మెట్‌లో పెద్ది

పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది పోస్ట్-ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది.
ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం మరో ప్రత్యేకతను సొంతం చేసుకుంది. ఈ చిత్రం అత్యాధునిక డాల్బీ సినిమాస్ ఫార్మెట్‌లో కూడా విడుదల కానుంది. రామ్ చరణ్ మాస్ రగ్గడ్ అవతార్‌ను డాల్బీ సినిమాస్ ఫార్మెట్ లో చూడడం ప్రేక్షకులకు మరింత గ్రాండ్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది. పెద్ది వంటి భారీ యాక్షన్, ఎమోషన్ కలిగిన సినిమాను డాల్బీ సినిమాస్ లో చూడడం ప్రేక్షకులకు పూర్తిగా లీనమయ్యే అనుభూతిని ఇవ్వనుంది.

ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్‌లో రామ్ చరణ్ రగ్డ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. చేతిలో బ్యాట్ పట్టుకుని, ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్న ఆయన క్యారెక్టర్ సినిమాలో పవర్‌ఫుల్ యాక్షన్‌ను సూచిస్తోంది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.
పెద్ది ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం క్రియేట్ చేస్తోంది. పెద్ది ఫస్ట్ షాట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఎఆర్ రెహమాన్ అందించిన సౌండ్‌ట్రాక్స్ మెగా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. చికిరి చికిరి, రైరై రా రా పాటలు వరల్డ్ వైడ్ వైరల్ అయ్యాయి.
ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ ఇతర ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు, ఎడిటర్ నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. పెద్ది" సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలువడానికి సిద్ధమౌతోంది.



## వృషకర్మ స్టన్స్ కోసం నాగ చైతన్య ట్రాన్స్‌ఫర్మేషన్

యువ సామ్రాట్ నాగ చైతన్య తన అప్ కమింగ్ నెవర్ బిఫోర్ మిథికల్ స్పెక్టకిల్ వృషకర్మ కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. విరూపాక్షతో బ్లాక్ బస్టర్ సాధించిన కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ వెంచర్‌ను సమర్పిస్తున్నారు. ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన వృషకర్మ గ్లింప్స్ అన్ని ప్లాట్‌ఫామ్‌లు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. వెంటనే వైరల్ అయ్యి భారీ సంచలనాన్ని సృష్టిస్తోంది. ఇంటెన్స్ విజువల్స్, పవర్ ఫుల్ వరల్డ్ బిల్డింగ్ అందరినీ ఆశ్చర్యపరిచాయి, సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

మేకర్స్ ఈరోజు యువ సామ్రాట్ నాగ చైతన్యను ఫియర్సెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ప్రజెంట్ చేసే సరికొత్త స్టిల్స్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోటోలు పాత్ర కోసం ఆయన చేసిన కఠినమైన ట్రాన్స్‌ఫర్మేషన్, అలాగే అర్జున్ పాత్రను సహజంగా తెరపై చూపించేందుకు పెట్టిన అంకితభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఒక స్టిల్‌లో చైతన్య ఇంటెన్స్ గా వర్కౌట్ చేస్తూ కనిపిస్తున్నారు. ఆ ఫోటోలో ఆయన ప్రత్యేకంగా ఈ పాత్ర కోసం తీర్చిదిద్దుకున్న లీన్, చిసెల్డ్ ఫిజిక్ స్పష్టంగా కనిపిస్తోంది. వృషకర్మ ప్రపంచంలో పావర్ ఫుల్ అర్జున్ పాత్రను పోషించేందుకు ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా వెల్లడవుతోంది. మరో స్టిల్‌లో చైతన్య గాయాలతో, యుద్ధానికి సిద్ధమైన యోధుడిలా కనిపిస్తున్నారు. ఈ రఫ్ అండ్ రగ్డ్ లుక్ సినిమాలో ఉండబోయే హై-ఆక్టేన్ యాక్షన్‌తో పాటు ఎమోషన ని సూచిస్తోంది. ఇది చైతన్య కెరీర్‌లో ఇప్పటివరకు ఎన్నడూ కనిపించని ఇంటెన్స్ ఆన్‌స్క్రీన్ అవతార్‌లలో ఒకటిగా నిలవనుంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా మిస్టరీ, మైథాలజీ, యాక్షన్ అంశాలను కలిపి ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించబోతుంది.
ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో వృషకర్మపై ఆసక్తి మరింత పెరిగింది. బిగ్ స్క్రీన్ పై నాగ చైతన్య పవర్ ఫుల్, విభిన్నమైన నటనను చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర






# బర్త్‌డే స్పెషల్

నేడు టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు పుట్టినరోజు. 1952 మార్చి 19న ఆయన జన్మించారు. ఆయన 74వ వసంతంలోకి అడుగుపెట్టబోతున్నారు. కన్నప్ప డ్రీమ్ ప్రాజక్ట్ అనంతరం ఆయన మరే చిత్రంలోనూ నటించలేదు.

## విలన్‌గా రాణించిన రోజులు

1975 నుంచి 1990 వరకు మోహన్ బాబు భారతీయ సినిమాల్లో విలన్ పాత్రకు కొత్త నిర్వచనాన్ని తీసుకువచ్చారు. దేశంలో అత్యధికంగా డిమాండ్ ఉన్న ప్రతినాయకులలో ఒకరిగా నిలిచిన ఆయన నటనతో ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. స్వర్గం నరకం చిత్రంతో పరిశ్రమకు హీరోగా పరిచయం అయినా.. విలన్ పాత్రలతో టాప్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

## హీరోగా విజయ శిఖరాలు

1990వ దశాబ్దంలో మోహన్ బాబు హీరోగా మారి ప్రేక్షకులను తనదైన శైలితో అలరించారు. అల్లుడు గారు, అసెంబ్లీ రౌడీ, పెదరాయుడు వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు ఆయన స్థాయిని పెంచాయి. తెలుగు చిత్రాల్లో ఆయన నటించిన అనేక చిత్రాలు తరువాత హిందీ, తమిళ భాషల్లో రీమేక్ అయ్యాయి. అక్కడ కూడా భారీ విజయాలు నమోదు చేశాయి. తద్వారా ఆయన పేరు జాతీయ స్థాయిలో వినిపించింది.



పెదరాయుడు విజయోత్సవాల్లో 200 రోజుల వేడుక తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ చారిత్రక వేడుకకు మొత్తం రాష్ట్ర కేబినెట్, ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఇది భారతీయ సినిమా చరిత్రలో అత్యంత అరుదైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి దాదాపు 10 లక్షల మంది హాజరయ్యారు. ఇది మోహన్ బాబు క్రేజ్‌కు నిదర్శనం.

ఇక ఆయన ప్రభావం సినిమాలపై మాత్రమే కాకుండా రాజకీయ రంగానికి విస్తరించింది. 1993లో ఆయన నిర్మించిన మేజర్ చంద్రకాంత్ చిత్రం... ఎన్‌టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి పదవి చేపట్టడంలో కీలక పాత్ర పోషించింది. ఈ చిత్ర 100 రోజుల వేడుక తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సభ సినిమా, రాజకీయ చరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా నిలిచిపోయింది.

## విద్యా రంగంలో విప్లవం

సినిమా రంగంలో విశేష విజయాలను సాధించిన మోహన్ బాబు విద్యా రంగంలోనూ విశేషమైన సేవలను అందించారు. 1992లో స్థాపించిన శ్రీ విద్యానికేతన్ విద్యా ట్రస్ట్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా 25 శాతం మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ వారి అభివృద్ధి అవకాశాలను సృష్టించారు. 2022లో ప్రారంభమైన మోహన్ బాబు విశ్వవిద్యాలయం విద్య పట్ల వారి అంకితభావానికి నిలువుటద్దంగా నిలిచింది.

## పురస్కారాలు, గౌరవాలు

మోహన్ బాబు తన సుదీర్ఘమైన కెరీర్‌లో ఎన్నో గౌరవ పురస్కారాలను అందుకున్నారు. 2007లో భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రదానం చేయగా, 2016 ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఆయన్ను వరించింది.

## డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలో మోహన్ బాబు మహాదేవ శాస్త్రిగా కనిపించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ఆయన కెరీర్‌లో మరొక మైలురాయిగా నిలువనుంది.

## సినిమా చరిత్రలో ఒక స్వర్ణ యుగం

సామాన్య వ్యక్తిగా మొదలై... అసామాన్య వ్యక్తిగా మోహన్ బాబు ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయం. సినిమా రంగంలో ఇన్నేళ్ల పాటు సేవలు అందిస్తూ వస్తున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ 75 చిత్రాలను నిర్మించారు.

# ఇరుగు పొరుగు





# మోనాలిసా పెళ్లిపై డైరెక్టర్ సంచలన పోస్ట్...

ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో తన అమాయకపు చూపులతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 18 ఏళ్ల మోనాలిసా భోంస్లే వివాహం ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. తన ప్రియుడు ఫర్మాన్ ఖాన్‌ను పెళ్లాడిన మోనాలిసా, రక్షణ కోరుతూ పోలీసులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే, ఆమెను వెండితెరకు పరిచయం చేసిన దర్శకుడు సనోజ్ మిశ్రా తాజాగా స్పందిస్తూ.. ఇది కేవలం ప్రేమ వివాహం కాదని, దీని వెనుక పెద్ద కుట్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి.. డైరెక్టర్ ఆవేదన – 10 కోట్ల లోన్ మరియు జైలు ప్రస్థానం: మోనాలిసా పెళ్లిపై దర్శకుడు సనోజ్ మిశ్రా ఒక వీడియోను విడుదల చేస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఆ అమ్మాయిని గంగామాత అవతారంగా భావించాను. ఆమెను స్టార్‌ను చేసే క్రమంలో ఏకంగా రూ.10 కోట్లు అప్పు చేశాను, ఆ విషయంలో జైలుకు కూడా వెళ్లాను. కానీ ఇప్పుడు ఆమె ఒక వ్యక్తితో పారిపోయి అంతా నాశనం చేసింది అని పేర్కొన్నారు. తన తండ్రి పోలీస్ స్టేషన్ బయట కన్నీరు మున్నీరుగా విలపించినా ఆమె పట్టించుకోలేదని, ఆమెను ఎవరో తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. లవ్ జిహాద్ ఆరోపణలు – సౌత్ ఇండస్ట్రీ లింక్స్: ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, పక్కా పథకం ప్రకారం జరిగిన 'లవ్ జిహాద్' అని సనోజ్ మిశ్రా సంచలన ఆరోపణలు చేశారు. తన దగ్గర పని చేసిన ఒక వ్యక్తే ఆమెను ప్రలోభాలకు గురిచేసి, సౌత్ ఇండస్ట్రీలో అవకాశాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఇక మోనాలిసా తన కెరీర్‌ను, కుటుంబాన్ని వదిలేసి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కుంభమేళా సెన్సేషన్‌గా మారిన మోనాలిసా భవిష్యత్తు ఇప్పుడు అంధకారంలో పడిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నెటిజన్ల చర్చ: మరోవైపు మోనాలిసా, ఫర్మాన్ ఖాన్‌ల పెళ్లి ఫోటోలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేరళలోని తిరువనంతపురంలో పోలీసుల సమక్షంలో వీరిద్దరూ వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఈ వివాదంపై నెటిజన్లు రెండు వర్గాలుగా చీలిపోయారు. కొందరు ఆమె వ్యక్తిగత స్వేచ్ఛను సమర్థిస్తుంటే, మరికొందరు ఆమెను పరిచయం చేసిన దర్శకుడి ఆవేదనలో నిజం ఉందేమో అని చర్చిస్తున్నారు. ఒక సామాన్య అమ్మాయి ఇంటర్నెట్ సెలబ్రిటీగా మారి, ఇప్పుడు ఇలాంటి వివాదంలో చిక్కుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026











## ‘ధురంధర్‘2 ఎలక్ట్రిఫైయింగ్ టైటిల్ ట్రాక్

రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన భారీ స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘ధురంధర్‘ ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించి రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా వస్తున్న ‘ధురంధర్: ది రివేంజ్‘ ఆ రికార్డుల్ని తిరగరాయడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే ఓవర్సీస్‌తో పాటు ఇండియా వైడ్‌గా పెయిడ్ ప్రీమియర్స్ విషయంలో అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా సంచలనం సృష్టిస్తూ ట్రేడ్ వర్గాలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న సెలబ్రిటీలని సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. యంగ్ అండ్ డైనమిక్ రిలీక్ రైటర్ టర్న్‌డ్ డైరెక్టర్ ఆదిత్యధర్ ఈ మూవీని అంతకు మించి అనే స్థాయిలో తెరకెక్కించాడు. ఇటీవల విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. మార్చి 19న అత్యంత భారీ స్థాయిలో ఫస్ట్ పార్ట్‌కు పూర్తి భిన్నంగా దక్షిణాది భాషలతో పాటు హిందీలోనూ భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సర్వం సిద్ధం చేయడమే కాకుండా పెయిట్ ప్రీమియర్స్‌ని ఈ నెల 18న ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే రికార్డు స్థాయిలో బుకింగ్స్ జరిగిన ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్స్ విషయంలో తిరుగులేని రికార్డుని తన ఖాతాలో వేసుకోబోతోంది. సినిమా రిలీజ్‌కు టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో టీమ్ ప్రమోషన్స్‌ని ఫాస్టప్ చేసింది. ఇందులో భాగంగానే ఫస్ట్ సింగిల్‌గా‘ ఆరీ ఆయారీ..‘ అంటూ సాగే ఎలక్ట్రిఫైయింగ్ టైటిల్ ట్రాక్ హిందీ వెర్షన్‌ని గురువారం విడుదల చేసింది. ఇర్షాద్ కమిల్, బాంబే రాకర్స్, రిబెల్, టోకెన్ అందించిన ఈ లిరిక్స్‌కి శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందించారు. రణ్‌వీర్ స్వైవిహారం నేపథ్యంలో సాగే ఈ పాట రోమాంచితంగా సాగుతూ ఆడియన్స్‌కి పూనకాలు తెప్పించేలా ఉంది. ప్రత్యర్థుల్ని ఒక్కొక్కరిగా రణ్‌వీర్ సింగ్ హతమారుస్తూ రహమాన్ దకాయత్ సామ్రాజ్యాన్ని తన చేతుల్లోకి తీసుకునే క్రమంలో వచ్చే పాటగా దీన్ని చిత్రీకరించినట్టు తెలుస్తోంది. ఫస్ట్ పార్ట్‌లో సినిమా రన్ టైమ్ 3 గంటల 34 నిమిషాలు అయినా ఆడియన్స్‌కు ఎక్కడా బోర్ కొట్టలేదంటే దానికి ప్రధాన కారణం ఇందులో వచ్చే పాటలు, మ్యూజిక్. సెకండ్ పార్ట్ విషయంలోనూ దర్శకుడు ఆదిత్యధర్ ఇదే మ్యాజిక్‌ని ఫాలో అయినట్టుగా కనిపిస్తోంది. ఎందుకంటే పార్ట్ 2 రన్ టైమ్ 3 గంటల 55 నిమషాలు అంటే ఫస్ట్ పార్ట్‌కు మించి అన్నమాట. దాదాపు నాలుగు గంటలు. ఇంత నిడివితో సినిమా అంటే ఆడియన్స్ థియేర్లలో కూర్చోవడం కష్టం. అయితే వారిని కూర్చోబెట్టాలంటే అందుకు తగ్గ మ్యూజిక్‌తో మ్యాజిక్ చేయాల్సిందే. పార్ట్ 2 ‘ధురంధర్: ది రివేంజ్‘ విషయంలోనూ దర్శకుడు ఆదిత్యధర్ అదే మ్యాజిక్‌ని రిపీట్ చేస్తున్నట్టుగా ఫస్ట్ సింగిల్ గా రిలిజ్ చేసిన ‘ఆరీ ఆరీ‘ సాంగ్‌తో స్పష్టమవుతోంది. ఇందులో రెమహాన్ దకాయత్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌తో పాటు దావూద్ ఇంబ్రహీంకు సంబంధించిన కీలక ఎపిసోడ్ కూడా ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌తో భీభత్సం సృష్టించిన ‘ధురంధర్ ది రివేంజ్‘ రేపు థియేటర్లలో వరల్డ్ వైడ్‌గా ఏ స్థాయి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాల్సిందే.

సూర్య దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మార్చి 13 2026





## డైరెక్టర్ స్పెషల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మ్యాసీవ్ మాస్ ఎక్స్‌ట్రావగాంజా పెద్ది సెకండ్ సింగిల్ 'రై రై రా రా' పాట దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. రికార్డింగ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాప్ వన్‌లో ట్రెండ్ అవుతోంది. రామ్ చరణ్ గ్రేస్, చరిష్మా, ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ మూమెంట్స్ అందరినీ అలరిస్తున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా అద్భుతమైన పిక్చరైజేషన్, ఏఆర్ రెహ్మాన్ మ్యూజిక్, అనంత శ్రీరామ్ లిరిక్స్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అన్నీ కలసి ఈ సాంగ్ వైరల్ హిట్ గా అదరగొట్టింది. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పెద్ది రై రై రా రా పాట విశేషాలు పంచుకున్నారు లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్.

పెద్ది 'రై రై రా రా' పాటకు అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఎలా అనిపించింది?

రామ్‌చరణ్ రుద్రతాండవం, ఏఆర్ రెహమాన్ గారి ధీర శంఖారావం, రత్నవేలు గారి చిత్రీకరణలో ఉన్న మాయాజాలం, వీటన్నిటి మధ్యలో నుంచి కూడా పాటలో లిరిక్స్ బాగున్నాయి, ఫలానా లైన్ విను, ఫలానా లైన్ బాగుంది అని అన్ని చోట్ల సాహిత్యానికి ప్రశంసలు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ పాట ఆ అదృష్టాన్ని చేసుకుందనిపించింది.



నిజానికి ఇది ఒక ప్రేమ పాట కాదు, ఐటెం సాంగ్ కాదు అయినప్పటికీ కూడా లైన్స్ గురించి మాట్లాడుతున్నారు.. దీనికి కారణం ఈ పాట సాహిత్యం ఇలా రావాలన్న దర్శకుడి సంకల్పం. బుచ్చిబాబు సాహిత్యానికి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. ఈ పాటలో ఎలాంటి సాహిత్యం ఉండాలి అనే దానిపై బుచ్చిబాబు గారు నేను చాలా సమయం కేటాయించాం. చాలా రాత్రులు రింగ్ రోడ్డు మీద అలా డ్రైవ్ చేస్తూ, కాఫీ షాపుల్లో కూర్చుని చాలా చర్చించాం. అలా నెలలు తరబడి మదనపడితే వచ్చిన పాట ఇది. ఈ తరానికి ముందు తరానికి కూడా గొప్ప సందేశాన్ని అందిస్తూనే మాస్ ని అలరించేలా ఈ పాటని రూపొందించడం జరిగింది.

ఈ పాట రాయడానికి చాలా వెర్షన్స్ అనుకున్నాం. ఫైనల్‌గా ఒక మంచి ప్రబోధాత్మక పాట గానే ఉండాలి అని నిర్ణయించాం. కాకపోతే ఇందులోనే వాడే భాష జనానికి దూరంగా ఉండకూడదు. వ్యవహారికంగా ఉండాలి. చెప్పే విషయం చాలా లోతుగా ఉండాలి అని బుచ్చిబాబు గారు చెప్పారు.

సాహిత్యంలో మిత్ర సంహిత ప్రక్రియలో పాట రాయాలని అనుకున్నాను.

నిన్నటి లాగే
రేపు ఉన్నదంటే
ఈ రోజేం పీకావనే
నీ అయ్య వడ్డి
నీ బిడ్డ కడితే
నువ్వు ఏమి పొడిచావనే .. ఈ లైన్స్ మీరు గమనిస్తే ఒక స్నేహితుడు మరో స్నేహితుడితో మాట్లాడుతున్నట్టుగానే ఉంటుంది.

ఈ పాట ఎలా ఉండాలి అని అనుకున్నప్పుడు యూత్ కి ఒక యాంథమ్ లాగా ఉండాలి అని డైరెక్టర్ బుచ్చిబాబు గారు చెప్పారు. ఆ మాట నాకు తారకమంత్రం లాగా పనిచేసింది. సాహిత్యంలో శ్రీశ్రీ గారి గేయ ప్రక్రియలా ఉంటే సరిపోతుందని భావించాను. అందుకే రైరై రారా పాటని ఒక గేయ కవితలాగా రాశాను. శ్రీశ్రీ గారి కవితలు చదువుతున్నప్పుడు ఎలాంటి ఉద్వేగం ఉంటుందో అలాంటి ప్రాసలతో ఈ పాట రాయడం జరిగింది.

రైరై రారా
రైరై రారా
అడ్డే లేని ధారై రా రా
రైరై రారా
రైరై రారా
హద్దే లేని తిరై రారా
దూకేటి జోరై రా
పోరరేటి పోరై రా
నీలో ఆరు నూరై రా
మందల్లోంచి వేరై రా
భయ్యం పీకి పారేయ్ రా
సిగ్గుంటే సీరై రా
జై కొట్టేటి పేరై రా
నీ రాక చూసి లోకం చేసే
హోరై హోరై హోరై రా రా

ఈ పదాల్ని స్వరం లేకుండా పాడిన మంచి గేయ కవిత చదివిన అనుభూతిని కలిగిస్తాయి.

ఇందులో హీరోకి కెప్టెన్ లక్షణాలు ఉండాలి. తన జట్టు ఆటగాళ్లని రై రారా అని పిలిచేలాగా వుండాలి. బుచ్చిబాబు గారు చెప్పిన ఈ మాటలు ఆయన దగ్గర నుంచే తీసుకుని పాటని ప్రారంభించడం జరిగింది. రై రై రా రా అని పెట్టడానికి ఇంకొక కారణం కూడా ఉంది ఇది. ప్రతి ఒక్కరికి ఈ పాట ఫిలాసఫీ రీచ్ అవ్వాలి. మన పల్లెటూరులో ప్రతి ఒక్కరిలో ఉపయోగించే రవాణా సౌకర్యం ఆర్టీసీ బస్సు. కండక్టర్ రైరై అనగానే బండి ముందు కదులుతుంది. ఆ శబ్దం యొక్క ప్రేరణలా ఈ జీవితమనే బస్సు ముందుకు వెళ్లాలి అన్న సూచన ఇచ్చేలాగా పాటను మొదలుపెట్టడం జరిగింది. ఈ పాటలో ఎక్కువమంది పాతేసుకోకోయలా.. నువ్వు నిన్నే నీ లోపల.. పాతికేళ్లకే..నువ్వు పాతబడిపోకురా.. ఈ లైన్ ని కోట్ చేస్తున్నారు. అంత మంచి పాట ఇంత పెద్ద సినిమాలో రాసిన అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తాను.

-సాహిత్యం ఒక్కటే కాదు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, రత్నవేలుకి విజువల్స్, రామ్ చరణ్ చూపించిన చరిష్మా గ్రేస్, రెహమాన్ సంగీతం, గొంతు అన్నీ కూడా నువ్వు నువ్వా నేనా అన్నట్టుగా పోటీ పడడం వల్ల ఈ ఘనత సాధ్యమైంది. ఈ పాట క్రెడిట్ అందరికీ ఇవ్వాలి. అలా కాదు ఒక్కరికే ఇవ్వాలి అంటే మా అందరినీ నడిపించిన డైరెక్టర్ బుచ్చిబాబుకి ఇవ్వాలి, ఆయనకి స్వేచ్ఛనిచ్చిన రామ్ చరణ్‌కి ఇవ్వాలి.

ఈ పాట విన్న తర్వాత చరణ్ గారి రియాక్షన్ ఏంటి?

సాంగ్ విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. షూటింగ్ లోకేషన్ లో ఈ పాటను చరణ్ గారికి వినిపించాను. పాట విని నన్ను హత్తుకున్నారు.

ఈ సాంగ్ మీకు ఛాలెంజింగ్‌గా అనిపించిందా?


ఒక మంచి పాట రాయడం అలాగే మాస్ పాట రాయడం రెండూ కష్టం కాదు. మాస్ పరిభాషలో ఫిలాసఫీ చెప్పడం అనేది కత్తి మీద సాములా అనిపించింది. అందులోనూ రెహమాన్ బాణీ మామూలుగా ఉండదు. ప్రతి లైన్ ప్రయోగాత్మకంగా ఉంటుంది. అర్థం చేసుకోవడానికి చాలా సమయం తీసుకున్నాను. ఈ పాట రాయడానికి చాలా కసరత్తు జరిగింది. దాదాపు రెండు నెలల వరకు సమయం తీసుకున్నా. పరాయి భాషల ప్రభావం లేని అచ్చ తెలుగు పాటిది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026



బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నిశ్చితార్థంలో ప్రముఖ దర్శకుడు


బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నిశ్చితార్థం దర్శకుడు బోయపాటి శ్రీనివాస్, సంయుక్తమీనన్


బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నిశ్చితార్థంలో గ్రోపీచంద్ మలినేని


బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నిశ్చితార్థం నిర్మాత మిర్యాల రవీంద్రబాబు ఫ్యామిలీ


కుటుంబ సభ్యులతో కలిసి బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నిశ్చితార్థం


బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నిశ్చితార్థంలో యు.వి.క్రియేషన్స్ ధీరజ్, సితార ఎంటర్‌టైన్మెంట్స్ నాగ వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 13 2026



అందాల ఆరబోతలో బాలీవుడ్ బ్యూటీలు ఎప్పుడూ ఒకడుగు ముందే ఉంటారు. అందులోనూ కొత్త హీరోయిన్లు అయితే గ్లామర్ ట్రీట్‌కి ఏ మాత్రం వెనుకాడటం లేదు. అలానే సుహానా ఖాన్ లెహంగాలో వయ్యారాలు పోయింది. నా సామిరంగ అనేలా సుహానా ఖాన్.. కొత్త ఫొటోలు అదుర్స్. సాధారణంగా సినీ రంగంలోని ఏ స్టార్ పిల్లలైనా చిన్న వయసు నుంచే యమ హైలైట్ అవుతూ ఉంటారు. అందులో బాలీవుడ్‌కు చెందిన వాళ్లు అయితే మరింత ఎక్కువగా ఫేమస్ అవుతున్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ ఒకరు. ఇప్పటి వరకూ ఒక్క సినిమాలో నటించకున్నా ఈ పిల్ల యమ పాపులర్ అయింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో క్రేజ్‌ను పెంచుకుంటూ వెళ్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా సుహానా ఖాన్ కొన్ని లెహంగా ఫొటోలను షేర్ చేసింది. తండ్రితో కలిసి హల్‌చల్‌గా: బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ కూతురిగా చిన్న వయసులోనే సుహానా ఖాన్ ప్రపంచ వ్యాప్తంగా పాపులర్‌అ యింది. అలాగే, తరచూ తండ్రితో కలిసి కార్యక్రమాలకు హాజరవుతూ.. క్రికెట్ మ్యాచ్‌ల్లో సందడి చేస్తూ.. పార్టీలు, పబ్‌లలో గడుపుతూ.. గ్లామర్ ట్రీట్ ఇస్తూ ఇలా ఎన్నో రకాలుగా ఈ అమ్మడు వార్తల్లో నిలిచింది. దీంతో టీనేజ్‌లో సుహానా సెన్సేషన్‌గా మారిపోయింది. అక్కడ చదువు.. కల్చర్‌తో: చాలా ఏళ్ల క్రితమే సుహానా ఖాన్.. తన ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లింది. కాబట్టి అక్కడి కల్చర్‌కు ఆమె బాగా అలవాటు పడింది. ఇలా కూడా చాలా సార్లు ఈ అమ్మడు హాట్ టాపిక్‌గా మారింది.



కుహాసిని జ్ఞానసెగ్గరాన్ మోడల్



ప్రపంచం మొత్తం మహిళా దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన మహిళల గౌరవార్థం.. వారిని ప్రత్యేకంగా గౌరవిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా మహిళా దినోత్సవం సందర్భంగా తన కోసం, కుటుంబం కోసం, సమాజ అభివృద్ధి కోసం అండగా నిలబడుతున్న ప్రతి మహిళకు సెలబ్రిటీలు, ప్రముఖులు, ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా అటు హీరోయిన్స్‌కి కూడా ఈ మహిళా దినోత్సవం సందర్భంగా అరుదైన గౌరవాలు లభించడంతో అభిమానులు కూడా సర్‌ప్రైజ్ అవుతున్నారు. ఇకపోతే నేడు ఉమెన్స్ డే సందర్భంగా అటు సంయుక్త మీనన్ లేడీ ఓరియంటెడ్ గా నటిస్తున్న ది బ్లాక్ గోల్డ్ సినిమా నుండి ఒక పవర్ఫుల్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ.. ఆమెకు ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే ఇలాంటి సమయంలో ఒక మ్యాగజైన్ ప్రముఖ హీరోయిన్ నభా నటేష్ కి స్పెషల్ ఉమెన్స్ డే విషెస్ తెలియజేస్తూ.. ఆమెకు అరుదైన గౌరవాన్ని అందించింది. అసలు విషయంలోకి వెళ్తే.. షీ ఇండియా అనే మ్యాగజైన్ కవర్ పేజ్.. బ్లాక్ అవుట్ ఫిట్ లో బాక్సింగ్ లుక్ లో ఉన్న నభా నటేష్ ఫోటోని తన కవర్ పేజ్ పై షేర్ చేస్తూ నభా నటేష్ అన్ స్టాపబుల్ అంటూ ఆమెకు స్పెషల్ విషెస్ తెలియజేసింది.. ముఖ్యంగా ప్రపంచాన్నే ఇన్స్పైర్ చేస్తున్న ప్రతి ఒక్క మహిళకి ఉమెన్స్ డే శుభాకాంక్షలు అంటూ తన కవర్ పేజీపై నభా నటేష్ ఫోటోని షేర్ చేసింది షీ ఇండియా. ఇక ప్రస్తుతం షీ ఇండియా మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనం ఇచ్చిన నభా నటేష్ పై.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెకు లభించిన ఈ గౌరవానికి ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు ప్రస్తుతం ఈ ఫోటో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. నభా నటేష్ కెరియర్ విషయానికి వస్తే.. నన్ను దోచుకుందువటే అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సిని మాలో నిధి అగర్వాల్‌తో కలిసి తన ఖాతాలో మంచి విజయాన్ని చేరవేసుకుంది . ఇక డార్లింగ్ సినిమా తర్వాత రెండేళ్ల పాటు ఇండస్ట్రీకి దూరమయ్యింది. యాక్సిడెంట్ కారణంగానే ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈమె.. ఇప్పుడు రెండు విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నిఖిల్ స్వయంభుతో పాటు నాగబంధం అనే సినిమాలో నటిస్తోంది. రెండు చిత్రాలు కూడా విభిన్న జానర్‌లు కావడం గమనార్హం. పైగా రెండు కూడా పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల కాబోతున్నాయి. ఇప్పటికే ఈ రెండు చిత్రాలకు సంబంధించిన టీజర్, ఫస్ట్‌లుక్ అప్డేట్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. సమ్మర్ స్పెషల్గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ ఊహించని విజయాన్ని సొంతం చేసుకోవడం గ్యారెంటీ అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మార్చి 13 2026 14



యానిమల్ సినిమాతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది త్రిప్తి దిమ్రి. ఇప్పటికీ ఈ భామ తన గ్లామర్‌తో మానియా చేస్తూనే ఉంది. బాలీవుడ్ నటి, డాన్సర్, కరాటే అనుభవం వున్న త్రిప్తి దిమ్రి నాయికగా బిజీ అయిపోయింది బాలీవుడ్ లో యానిమల్ సినిమాలో ప్రముఖ పాత్ర పోషించిన త్రిప్తి దిమ్రి ని సందీప్ రెడ్డి వంగా తన తీస్తున్న ప్రభాస్ సినిమా స్పిరిట్ లో ఆమెనే నాయికగా పెట్టుకున్నట్లు ఫొటోలు కూడా వచ్చాయి. అయితే అందులో ఆమె పాత్ర చాలా కీలకం అని మరో నాయికగా వుందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. తాజాగా త్రిప్తి దిమ్రి మరో తెలుగు సినిమాలో నటించదానికి సిద్ధమైంది. నాచురల్ స్టార్ నాని సినిమా కొత్తగా తీయబోయే సినిమాలో ఆమెనే ఎన్నుకున్నట్లు ఫిలింనగర్ కథనాలు చెబుతున్నాయి. ఇదంతా పాన్ ఇండియా సినిమా కాలం కనుక నాని చిత్రం అన్ని భాషల్లో విడుదలచేయనున్నారు. అందుకే ఫేమ్ వున్న నటిని మార్కెట్ రీత్యా త్రిప్తి దిమ్రి ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్అద్దాల సినిమా తర్వాత నాని చేయబోయే సినిమా కోసం ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. త్వరలో వివరాలు తెలియజేయనున్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మార్చి 13 2026




తెలుగులో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు తమ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పదుల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ లుగా చేసి ఇప్పుడు హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు..ఆమే క్రేజీ బ్యూటీ కావ్య కళ్యాణ్ రామ్.ఈ చిన్నది చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. తెలుగులో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు తమ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పదుల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ లుగా చేసి ఇప్పుడు హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు..ఆమే క్రేజీ బ్యూటీ కావ్య కళ్యాణ్ రామ్. ఈ చిన్నది చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. గంగోత్రి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. మసూద సినిమాతో హీరోయిన్‌గా మారింది కావ్య కళ్యాణ్ రామ్. తొలి సినిమాతోనే హీరోయిన్ గా ఆకట్టుకుంది. తన నటనతో మెప్పించింది ఈ చిన్నది. ఆతర్వాత వేణు దర్శకత్వంలో బలగం సినిమాలో నటించింది. బలగం సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆతర్వాత ఆమె హీరోయిన్ గా చేసిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. శ్రీ సింహ హీరోగా నటించిన ఈ సినిమా తర్వాత కావ్య సినిమాలకు గ్యాప్ తీసుకుంది. సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. 2023లో వచ్చిన ఉస్తాద్ సినిమా తర్వాత కావ్య కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదు.

కావ్య కళ్యాణ్ రామ్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026




నిధి అగర్వాల్

నిధి అగర్వాల్ 17 ఆగస్ట్ 1993 హైదిరాబాద్ లో జన్మించారు, బెంగళూరులో పెరిగింది నిధి హింధీ భాగమాట్లాడుతాది అలాగే తెలుగు, తమిల్, కన్నడ అర్థం చేసుకోగలదు.. శ్రీ విధ్యనికేతన్ స్కూల్ లో చదివింది క్రైస్ట్ యునివర్శిటి బిసినేస్ మెనేజ్మెంట్ లో డిగ్రీ పొందింది.


తెలుగు సినీ పరిశ్రమలో ఆమే ప్రయాణం సవ్యసాచి నుంచి మొదలైంది. ఆ తర్వాత అఖిల్ మిస్టర్ మజ్ను నటించింది. ఆ సినిమా సరిగ్గ ప్రేక్షకులు ఆధరించలేదు. ఇస్మార్ట్ శంకర్ మూవీ ద్వారా మంచి హిట్ అందుకుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026




అమిగోస్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆషికా రంగనాథ్, తర్వాత నాగార్జునతో కలిసి నా సామిరంగ అనే సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటున్న ఆషికా, చిరంజీవి హీరోగా వస్తున్న విశ్వంభర మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. ఓ వైపు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ ఆషికా, సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫాలోవర్లను ఆకట్టుకుంటూ ఉంటుంది. అందులో భాగంగానే అమ్మడు తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేయగా, అందులో డిజైనర్ లెహంగా ధరించి అటు ట్రెడిషనల్, ఇటు మోడ్రన్ లుక్ ను మిక్స్ చేస్తూ, దానికి తగ్గ జ్యుయలరీ ధరించి మరింత అందంగా మెరవగా, ఆ ఫోటోలకు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 13 2026

విరోష్ రిస్పెషన్‌లో బిజెపి మినిస్టర్ కిషన్‌రెడ్డి



విరోష్ రిస్పెషన్‌లో బాలీవుడ్ నిర్మాత కరణ్‌జొహర్



విరోష్ రిస్పెషన్‌లో దర్శకుడు బోయపాటి



విరోష్ రిస్పెషన్‌లో సుకుమార్ ఫ్యామిలీ...



విరోష్ రిస్పెషన్‌లో (నిర్మాత) దిల్‌రాజు ఫ్యామిలీ...

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 13 2026




అల్లుశిరీష్ రిస్పెషన్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



అల్లుశిరీష్ రిస్పెషన్‌లో ఏపీ డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్ ఫ్యామిలీ




అల్లుశిరీష్ రిస్పెషన్‌లో చిరంజీవి, సూర్య, అల్లుఅర్జున్



అల్లుశిరీష్ రిస్పెషన్‌లో రామ్‌చరణ్, ఉపాసన, సురేఖ



అల్లుశిరీష్ రిస్పెషన్ బన్నీవాస్



అల్లుశిరీష్ రిస్పెషన్‌లో సాయిధరమ్ ఫ్యామిలీ

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



గోపికా కీర్తి